సోమవారం 20-01-2025

# ముందడుగు దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 548 పేజీలు: 4 | ₹6
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD
EPAPER.MUNDADUGU.COM

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..
Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

### రాహుల్ గాంధీపై
## కేసు నమోదు

- గువాహటి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్

2 లో



### కుంభమేళాలో
## పెరిగిన యువత ప్రాధాన్యత

- భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక
- ప్రపంచ దేశాల ప్రజలు క్యూ కట్టారు
- ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు

2 లో



### రాష్ట్రాన్ని వైకాపా
## ధ్వంసం చేసింది

- ఆంధ్రప్రజలు చింతించాల్సిన అవసరం లేదు
- చంద్రబాబుకు మోడీ అండదండలు ఉన్నాయి
- విజయవాడలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

3 లో



### సైఫ్ నిందితుడికి
## పోలీస్ కస్టడీ

5 రోజులపాటు అనుమతి ఇచ్చిన న్యాయస్థానం

2 లో



### నా కుమారుడికి
## ఉరి శిక్ష విధించండి

**ఆర్జీకర్ కేసు నిందితుడి తల్లి**

2 లో




### తిరుమల శ్రీవారికి
## రూ. 6 కోట్ల విరాళం

చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ భక్తుడు ప్రకటన



ముందడుగు తిరుపతి

తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామికి చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు భూరి విరాళం సమర్పించారు. రూ.6 కోట్ల మొత్తాన్ని తితిదే ట్రస్టులకు ఇచ్చారు. ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, గోసంరక్షణ ట్రస్టు కోసం రూ. కోటి విలువైన డీడీలను రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. తితిదేకి చెందిన వివిధ ట్రస్టులకు గతంలోనూ భారీగా విరాళాలు ఇచ్చారు.

### ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో
## అగ్ని ప్రమాదం

- గుడారంలో పేలిన రెండు గ్యాస్ సిలిండర్లు
- మంటలను అదుపులోకి తెచ్చిన పోలీసులు

3 లో



ముందడుగు సోమవారం 20-01-2025 హైదరాబాద్

### రాహుల్ గాంధీపై
# కేసు నమోదు

ముందడుగు జాతీయం

కాంగ్రెస్ పార్టీ దేశంతోనూ పోరాడుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై అస్సాంలోని గువాహటి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వాక్ స్వాతంత్ర్య పరిమితులను దాటాయని, అవి జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని చాటియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతితో పాటు, వేర్పాటువాద భావాలు కలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. 'ప్రతిపక్ష నాయకుడిగా.. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్‌కు ఉంది. కానీ, ఆయన అందుకు బదులుగా అబద్ధాలు వ్యాప్తి చేసి దేశ ఐక్యతను, సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు' అని చాటియా ఆరోపించారు.

### కుంభమేళాలో
# పెరిగిన యువత ప్రాధాన్యత

ముందడుగు ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాల ప్రజలు ప్రయాగ్‌రాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు.

కుంభమేళాకు పెద్ద సంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు. మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్య క్రమంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తారు. అయితే.. ఈ నెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉండడం వల్ల నేడు(మూడో ఆదివారం) మన్‌కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారం చేశారు. "ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుంది. మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నాను" అని అన్నారు.

### సైఫ్ నిందితుడికి
# పోలీస్ కస్టడీ

ముందడుగు జాతీయం

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను తాజాగా బాంద్రాలోని న్యాయస్థానం ఎదుట పోలీసులు హాజరు పరిచారు. వాదోప వాదాలు విన్న న్యాయస్థానం 5 రోజుల పాటు పోలీసుల కస్టడీకి అనుమతించింది. దీంతో అతడిని బాంద్రా పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ విషయంపై నిందితుడి తరఫు న్యాయవాదులు మీడియాతో మాట్లాడారు. పోలీసులు దర్యాప్తు సరిగ్గా చేయలేదని ఆరోపించారు. "5 రోజుల పాటు పోలీసు కస్టడీకి కోర్టు అంగీకారం తెలిపింది. ఐదు రోజుల్లోగా నివేదికను అందించాలని ఆదేశించింది. మహ్మద్ షరీఫుల్ బంగ్లాదేశీయుడు అనడానికి పోలీసుల వద్ద సరైన ఆధారాలు లేవు. 6 నెలల క్రితమే అతడు ముంబయి వచ్చాడని అంటున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. దాదాపు 7 ఏళ్ల క్రితమే అతడు ఇక్కడికి వచ్చాడు. అతడి కుటుంబసభ్యులు ముంబయిలోనే నివసిస్తున్నారు. ఈ మేరకు కోర్టు ఎదుట మా వాదనలు వినిపించామని చెప్పారు.

### నా కుమారుడికి
# ఉరి శిక్ష విధించండి

ముందడుగు పశ్చిమబెంగాల్

పశ్చిమబెంగాల్ కోల్‌కతా ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై అత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను కోల్‌కతా కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై అతడి తల్లి స్పందించారు. తన కొడుకు తప్పు చేస్తే కచ్చితంగా తగిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన కుమారుడు చేసిన తప్పును ఓ మహిళగా ఎప్పటికీ క్షమించనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని.. వైద్యురాలు పడిన బాధను.. నరకాన్ని అర్థం చేసుకోగలనని ఆవేదన వ్యక్తం చేశారు.

నా కొడుకు చనిపోతే నేను ఏడుస్తానేమో.. కానీ ఓ అమ్మాయి పట్ల ప్రవర్తించిన తీరుకు.. సంజయ్‌కు జీవించే హక్కు లేదు. అతడికి మరణ శిక్ష విధించినా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. వైద్యురాలు నాకు కూతురితో సమానం. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఏ తల్లీ ఊరుకోదు" అని ఆమె అన్నారు.

ముందడుగు
సోమవారం
20-01-2025
హైదరాబాద్

## రాష్ట్రాన్ని వైకాపా
# ధ్వంసం చేసింది

ముందడుగు విజయవాడ

విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉంటారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారని గుర్తుచేశారు.

విజయవాడ సమీపంలోని కొడపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షా మాట్లాడారు. "ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలిసిందే. అప్పుడు జరిగిన విధ్వంసం గురించి చింతించకండి. ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయి. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తాం. ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ప్రకటించాం. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తాం. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని బుట్టదాఖలు చేసింది. హడ్కో ద్వారా అమరావతికి రూ.27వేల కోట్ల సాయం అందిస్తున్నాం. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించాను

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో
# అగ్ని ప్రమాదం

ముందడుగు ప్రయాగ్‌రాజ్

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ గుడారంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. అక్కడి నుంచి క్రమంగా మంటలు ఇతర గుడారాలకు వ్యాపించాయని తెలిపారు. మరోవైపు, దట్టమైన పొగ వ్యాపించడంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

మహా కుంభమేళాలోని సెక్టార్ 19 వద్ద గుడారంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఆ మంటలు ఇతర గుడారాలకు వ్యాపించాయి. కుంభమేళా వద్ద భద్రతా ఏర్పాట్లలో భాగంగా అప్పటికే ఉంచిన అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశాయి. సమీపంలోని టెంట్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం' అని పోలీసులు తెలిపారు.

## 9 నెక్స్ట్-జెన్ గ్లోబల్ మోడల్‌లను
# ఆవిష్కరించిన జెఎస్ డబ్ల్యూ ఏంజీ

హైదరాబాద్

జెఎస్ డబ్ల్యూ ఏంజీ మోటార్ ఇండియా, దాని డ్రైవ్ .ఫ్యూచర్ విజన్‌కు అనుగుణంగా, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 యొక్క 2వ రోజున అత్యాధునిక సాంకేతికతలు మరియు ఫార్వర్డ్-థింకింగ్ కార్యక్రమాలను ప్రదర్శించింది. దాని సాంకేతిక నైపుణ్యాన్ని హైలైట్ చేస్తూ, కంపెనీ సిఎఎస్ఈ (కనెక్ట్, అటానమస్, షేర్డ్ మరియు ఎలక్ట్రిక్) టెక్నాలజీలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది.

మిస్టర్. రాజీవ్ చాబా, సీఈఓ ఎమెరిటస్ జెఎస్ డబ్ల్యూ ఏంజీ మోటార్ ఇండియా మాట్లాడుతూ "భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో (కనెక్ట్, అటానమస్, షేర్డ్ మరియు ఎలక్ట్రిక్) టెక్నాలజీలలో మా సంచలనాత్మక కార్యక్రమాలను ప్రదర్శించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. మా డ్రైవ్ .ఫ్యూచర్ విజన్ సుస్థిరమైన, కనెక్ట్ చేయబడిన మరియు కస్టమర్-కేంద్రీకృత మొబిలిటీ అనుభవాన్ని సృష్టించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించడంపై కేంద్రీకృతమై ఉంది. మా టెక్నాలజీ జోన్ మరియు వైవిధ్యమైన పవర్‌ట్రెయిన్ షోకేస్ ద్వారా, మేము ఆచరణాత్మక మరియు స్థిరమైన పరిష్కారాలను అందించడానికి సరిహద్దులను ముందుకు నెడుతున్నాము అన్నారు.

## రాహుల్ గాంధీకి
# చరిత్రపై అవగాహన లేదు
### రాజ్యాంగం స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నించారు
### బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

ముందడుగు జాతీయం

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి చరిత్రపై అవగాహన లేదని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దుయ్యబట్టారు. ఆయన తండ్రి, నానమ్మ, ముత్తాతలు రాజ్యాంగాన్ని తారుమారు చేయడానికి చేసిన ప్రయత్నాల గురించి రాహుల్‌కు తెలియదన్నారు. అహ్మదాబాద్‌లో భాజపా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నడ్డా.. 65ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం, దాని స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. దేశంపైనే కాంగ్రెస్ పోరాటం చేస్తోందని ఇటీవల రాహుల్ చేసిన వ్యాఖ్యలపైనా జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. చరిత్ర గురించి వారికి (రాహుల్) అవగాహన లేదు. విషయాలను అర్థం చేసుకోకుండా కేవలం రాసి ఇచ్చిన స్పీచ్‌లను మాత్రమే ఆయన చదువుతారు. 76వ గణతంత్ర దినోత్సవం చేసుకుంటున్న వేళ.. రాజ్యాంగాన్ని ఎవరు మార్చారు, ఎవరు



రక్షించారు, ప్రాథమిక నిబంధనలను ఎవరు నాశనం చేశారు..అనే విషయాలను గుర్తు చేసుకోవాలి" అని జేపీ నడ్డా పేర్కొన్నారు.

ముందడుగు సోమవారం 20-01-2025 హైదరాబాద్

## భైరవం టీజర్ అప్‌డేట్ లుక్



ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ భైరవం. బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. తాజాగా టీజర్ అప్‌డేట్ పోస్టర్ వదిలారు.భైరవం టీజర్‌ను జనవరి 20న అమీర్‌పేట్‌లోని ఏఏఏ సినిమాస్‌లో లాంచ్ చేయబోతున్నట్టు ప్రకటిస్తూ.. కొత్త లుక్ విడుదల చేశారు. మనోజ్, బెల్లంకొండ, నారా రోహిత్ ఒకే ఫార్మాట్‌లో సీరియస్ లుక్‌లో కనిపిస్తూ టీజర్‌పై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు.థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన లుక్స్, తాజా పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

### ఖోఖో ప్రపంచ విజేతగా

# భారత అమ్మాయిల జట్టు

### నేపాల్‌పై 38 పాయింట్లతో ఘన విజయం



ముందడుగు జాతీయం

ఖోఖో ప్రపంచకప్‌లో భారత అమ్మాయిల జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో భారత్ 78-40తో నేపాల్‌ను చిత్తు చేసింది.ఖోఖో ప్రపంచ కప్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. తుది పోరు టర్న్1లో భారత్ దూకుడుగా ఆడి 34-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. తర్వాత నేపాల్ పుంజుకోవడంతో 35-24తో రెండో టర్న్ ముగిసింది. మూడో టర్న్‌లో భారత్ మళ్లీ దూకుడు పెంచి వరుసగా పాయింట్లు సాధించి ఆధిక్యాన్ని 49కి పెంచుకుంది. చివరి టర్న్‌లో నేపాల్ 16 పాయింట్లు సాధించడంతో 38 పాయింట్లతో భారత్ ఘన విజయం సొంతం చేసుకుంది.

## స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది : మీనాక్షి చౌదరి



నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్ర యూనిట్.అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజ్ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధిం చిన వీడియో వైరల్‌గా మారింది.

## 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి సీక్వెల్.?

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు.

జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. కేవలం 5 రోజుల్లో రూ.160 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇంకో వారంలో రూ.200 క్రాస్ చేసేలా ఉంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా ఇంత ఘన విజయం సాధించిన సందర్భంగా ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఈ సినిమాకు మేకర్స్ సీక్వెల్‌ను ప్రకటించినట్లు తెలుస్తుంది. అదే పాత్రలతో వేరే కథను దీనికి సీక్వెల్‌గా తెరకెక్కించబోతున్నట్లు దర్శకుడు తెలిపాడు. మళ్లీ సంక్రాంతికి వస్తున్నాం అంటూ ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను కూడా వచ్చే సంక్రాంతికి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తామని వెల్లడించాడు. కాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి క్లారిటీ రావడానికి మరికొన్ని వెయిట్ చేయాల్సి ఉంది.

